జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం | 13 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 11


యాసంగిలో వరి సాగు వద్దు..
ప్రత్యామ్నాయ పంటలే ముద్దు

- ఒక ఎకరం వరి నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయవచ్చు
- ఎస్సారెస్పీ నుంచి సాగునీటి విడుదల అసాధ్యం: కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 12 ప్రజా జ్యోతి: యాసంగిలో రైతులు వరి సాగుకు దూరంగా ఉండి ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లాలో లోటు వర్షపాతం, ఎస్సారెస్పీలో తక్కువ

మిగత 2 లో...



జిల్లాలో 8,209 మందికి
నూతన పెన్షన్ మంజూరు

- ఈ నెల 19వ తేది నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్ నగదు జమ
- వేములవాడలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

వేములవాడ, నవంబర్, 12: ప్రజా జ్యోతి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ స్థాయి చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ గీతంతో ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి రోజూ సుమారు 18 గంటలు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేది నుంచి కొత్తగా మంజూరైన పెన్షన్ల నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లాలో కొత్తగా 8,209 పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే

మిగత 2 లో...

భూముల రీ సర్వేకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలి



ముంపు గ్రామా తరలింపును మూడు నెలల్లో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ధర్మారం, నవంబర్ 12, (ప్రజా జ్యోతి): భూముల రీ సర్వేకు రైతులందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం ధర్మారం మండలం శాయంపేటలో జరుగుతున్న భూముల రీ సర్వేను, చామనపల్లిలో నిర్వహిస్తున్న సోషల్ ఎకనామిక్ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి తమ భూముల హద్దులను సరిచూసుకోవాలని కోరారు. సర్వేకు ముందే రైతులకు సమాచారం అందిస్తామని, పూర్తయిన తర్వాత వివరాలను గ్రామంలో ప్రకటించి అభ్యంతరాల స్వీకరణకు గడువు ఇస్తామని తెలిపారు. రైతులు అందుబాటులో లేకపోతే జియో కోఆర్డినేట్ల ఆధారంగా జారీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో ఇబ్బందులు తలెత్తవచ్చన్నారు. చామనపల్లిలో ప్రతి కుటుంబ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందేలా చర్యలు తీసుకోవాలని, ముంపు గ్రామ తరలింపు ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచులు వేల్పుల రేవతి నాగరాజు, కూస శ్రీవాణి తిరుపతి, అధికారులు పాల్గొన్నారు.

కోటిలింగాల ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- గోదావరి పుష్కరాల ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్.



జగిత్యాల, నవంబర్ 12, ప్రజా జ్యోతి. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు, రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, పూర్తయిన పనులను, ఇంకా చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరి పుష్కరాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, పార్కింగ్, వైద్య సదుపాయాలు, భద్రత వంటి

మిగత 2 లో...

డిసెంబర్ మొదటి వారంలోగా
భూముల రీసర్వే పూర్తి చేయాలి

- రీసర్వేలో నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి – జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- పనుల్లో ఎలాంటి పొరపాట్లు, జాప్యం జరిగినా కఠిన చర్యలు తప్పవు



జగిత్యాల, నవంబర్ 12, ప్రజా జ్యోతి.. జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, డిసెంబర్ మొదటి వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు, మండల తహశీల్దార్లు, భూ సర్వే శాఖ అధికారులతో రీసర్వే పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా రీసర్వే చేపట్టాల్సిన మొత్తం భూమి విస్తీర్ణం, ఇప్పటివరకు పూర్తయిన సర్వే, ఇంకా పెండింగ్‌లో ఉన్న భూముల వివరాలను

మిగత 2 లో...

యాసంగిలో వరి సాగు వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే ముద్దు

(మొదటి పేజీ తరువాయి...)

నీటిమట్టం కారణంగా యాసంగికి సాగునీరు విడుదల చేసే అవకాశం లేదని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో వరి సాగు చేస్తే చివరి దశలో నీరు, విద్యుత్ కొరతతో పంట ఎండిపోయి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పండించవచ్చని తెలిపారు. రైతులు మొక్కజొన్నతో పాటు ఇతర ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. ప్రతి రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతకు అనుగుణంగా యాసంగి సాగు ప్రణాళిక రూపొందించి రైతులకు సరైన పంటల ఎంపికపై సూచనలు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోటిలింగాల ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తులు సురక్షితంగా గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఆలయ పునర్నిర్మాణంతో పాటు పుష్కరాల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కోటిలింగాల పుణ్యక్షేత్రానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఆలయ అభివృద్ధి, గోదావరి పుష్కరాల ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మండల తహసీల్దార్, ఎంపీఓ, ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిసెంబర్ మొదటి వారంలోగా భూముల రీసర్వే పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే పనుల పురోగతి, లక్ష్యాల సాధనకు తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రీసర్వే ప్రక్రియను ప్రాధాన్యతగా తీసుకొని క్షేత్రస్థాయిలో పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రతి మండలానికి నిర్దేశించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్వే పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అవసరమైన సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. రీసర్వేలో కచ్చితత్వం, పారదర్శకత పాటిస్తూ ప్రతి దశను నిశితంగా పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డీవోలు, తహశీల్దార్లు, భూ సర్వే శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. మండలాల వారీగా పూర్తయిన సర్వే విస్తీర్ణం, పెండింగ్‌లో ఉన్న భూముల వివరాలను ప్రతి రోజూ సమీక్షించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, పనుల్లో నిర్లక్ష్యం, పొరపాట్లు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. ప్రసూనాంబ, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో నరసింహా రావు, భూ సర్వే శాఖ ఏడీ, మండల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో 8,209 మందికి నూతన పెన్షన్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి...)



జిల్లాలో 1,13,264 మందికి పెన్షన్లు అందుతున్నాయని, కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలిపి మొత్తం 1,21,473 మందికి ప్రతి నెలా పెన్షన్లు అందనున్నాయని వివరించారు. ఇందుకోసం ప్రతి నెలా సుమారు రూ.25.97 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చించనుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను కొనసాగిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తూ, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు నుంచి ఇప్పటికే దరఖాస్తుదారులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం అధికారులతో విచారణ చేయించామని పేర్కొన్నారు. ఆగస్టు 01 వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఆయా దరఖాస్తులను అధికారులు విచారణ చేయించామని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ వరకు మంజూరు పత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. 19వ తేదీన తర్వాత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వారి పేరిట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించే పనులు చేయిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా స్కూల్ విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించే బాధ్యత అప్పగించామని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వ చట్టం చేసిందని, త్వరలో అమలు కానున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలుకల తిరుపతి, కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మెన్లు వకులాభరణం శ్రీనివాస్, బొమ్మెన భాస్కర్, ఏగోలపు శ్రీనివాస్, గసికంటి ప్రభాకర్, పిల్లి కనకయ్య, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శ

చిగురుమామిడి / నవంబర్ 12, ప్రజాజ్యోతి: చిగురుమామిడి మండలంలోని పలు బాధిత కుటుంబాలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గురువారం పరామర్శించారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తండ్రి, కూతురు పైడిపల్లి శ్రీకాంత్, మహాన్విక కుటుంబ సభ్యులను ఆయన కలిసి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరు, అందుకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, గత కొద్ది రోజుల క్రితం మరణించిన దళిత మోర్చా మండల అధ్యక్షులు దొంత కర్ణాకర్ తండ్రి దొంత మల్లయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని కర్ణాకర్ నివాసానికి వెళ్లిన మంత్రి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో కేంద్ర మంత్రి వెంట బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుజ్జా శ్రీనివాస్, కమ్మం వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, మాచెర్ల కుమార్, జిల్లా కార్యదర్శి



పైడిపల్లి పృధ్వీరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అచ్చ రవీందర్, మండల అధ్యక్షుడు సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు గుణుకుల మధుసూదన్ రెడ్డి, బుద్దర్తి మహేందర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంది శంకర్, ఉపాధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, నాయకులు పెసరి హరీష్, కిరణ్, సంపత్, పెండ్యాల రాజేందర్ తదితరులు హాజరయ్యారు.

గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరు అరెస్ట్

- పలు వైన్ షాపుల దొంగతనాలు ఛేదించిన వేములవాడ పోలీసులు



వేములవాడ,నవంబర్,12:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్కపల్లి రోడ్, పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయించడానికి వచ్చిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు వేములవాడ టౌన్ ఎస్సై ఎస్. ప్రేమానందం తన సిబ్బందితో కలిసి ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి, ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు బానోత్ సురేష్ (33), మహబూబాబాద్ జిల్లా. రాంపెల్లి మహేందర్ (28), జగిత్యాల జిల్లా. వారి వద్ద నుంచి 160 గ్రాముల గంజాయి, హోండా డియో స్కూటీ, రెండు వివో మొబైల్ ఫోన్లు, రూ.400 నగదు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు వేములవాడ, కరీంనగర్, సిద్దిపేట, భువనగిరి, కాజీపేట ప్రాంతాల్లో పలు వైన్ షాపులలో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. అలాగే కరీంనగర్‌లోని విఘ్నేశ్వర వైన్స్ దొంగతనానికి సంబంధించిన 72 మద్యం సీసాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై ఎస్. ప్రేమానందం, పోలీస్ సిబ్బంది పీసీ ఇమ్రాన్, పీసీ నరేందర్ మరియు సహకరించిన ఇతర సిబ్బందిని వేములవాడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. నేరాల నియంత్రణకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మూడో రోజు సామూహిక కార్తీక దీపోత్సవం



వేములవాడ,నవంబర్,12:ప్రజాజ్యోతి. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా, మూడో రోజు వేడుకలను ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నవంబర్ 10వ తేదీ నుండి డిసెంబర్ 08వ తేదీ వరకు కొనసాగనున్న ఈ పవిత్ర కార్తీక మాస పర్వదినాల సందర్భంగా, ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు ముత్తైదువుల (సుహాసినుల) ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులకు, సేవాసమితి సభ్యులకు ఆలయ అర్చకులు, అధికారులు పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు, వాయనంతో పాటు శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ శ్రీమతి జయకుమారి, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాలి గాయాన్ని సైతం లెక్కచేయకుండా.. ప్రజాసేవకే ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- చికిత్స పొందుతూనే చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరు
- లబ్ధిదారుల మధ్యకు చేరుకున్న ఎమ్మెల్యే





వేములవాడ,నవంబర్,12 ప్రజాజ్యోతి.

ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తనకాలికి గాయమైనప్పటికీ ప్రజా కార్యక్రమానికి హాజరయ్యారు. గురువారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.బుధవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపల్లి వద్ద జరిగిన ఘటనలో ఆది శ్రీనివాస్ కాలికి గాయమైంది. దీంతో ఆయన వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య చికిత్స కొనసాగుతున్నప్పటికీ, ముందుగా నిర్ణయించిన ప్రజా కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులను స్వయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పెన్షన్ మంజూరు పత్రాలను అందిస్తూ లబ్ధిదారులతో ముచ్చటించారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.కాలికి గాయమైనప్పటికీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారుల మధ్యకు వచ్చిన ఆది శ్రీనివాస్ ను చూసి పార్టీ శ్రేణులు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా కార్యక్రమాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యతపై పలువురు అభినందనలు తెలిపారు.

వాతావరణ మార్పులకు దీటుగా.. అంతర పంటలతో రైతుకు అదనపు ఆదాయం!

- ఆయిల్‌పామ్ తోటల్లో కూరగాయల సాగుపై ఉద్యాన శాఖాధికారి గడ్డం శ్యాంప్రసాద్ సూచనలు



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 12 ప్రజా జ్యోతి:వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో రైతులు పంటల సాగులో ప్రత్యామ్నాయ విధానాలను అనుసరించాలని జిల్లా ఉద్యానశాఖాధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే కూరగాయల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో రైతు గౌరవెల్లి రవీందర్ రావు తన 4.5 ఎకరాల ఆయిల్‌పామ్ తోటలో అంతర పంటలుగా సాగు చేస్తున్న టమాటా, మిరప పంటలను జిల్లా ఉద్యాన శాఖాధికారి పరిశీలించారు.డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్ల వినియోగంతో చేపడుతున్న సాగు విధానాన్ని పరిశీలించి రైతు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే సీజన్‌లో వాతావరణ పరిస్థితులు క్లిష్టంగా ఉండే అవకాశాలున్నాయని, భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో బోర్లు, బావుల్లో నీటి లభ్యతపై ఆందోళన నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరమయ్యే వరి, పత్తి, చెరకు, మొక్కజొన్న వంటి పంటల సాగు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యామ్నాయంగా తక్కువ కాల పరిమితి, తక్కువ నీటి అవసరమున్న బెండ, అలసంద, గోరుచిక్కుడు వంటి కూరగాయలను సాగు చేయాలని తెలిపారు. మార్కెట్‌లో డి మాండ్ ఉన్న టమాటా, పచ్చిమిర్చి, బీరకాయ, కాకరకాయ వంటి పంటలను కూడా డ్రిప్, మల్చింగ్ పద్ధతుల్లో సాగు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ పద్ధతులకు రాయితీలు అందిస్తోందని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ నీటితో, పరిమిత పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు సాధించడంతోపాటు మెరుగైన ఆదాయం పొందేందుకు పంటల మార్పిడికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రాము, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మానకొండూరు, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మానకొండూరు మండలం శ్రీనివాస్ నగర్ కేజీబీవీలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనారోగ్య సమస్యలు, కుటుంబం, భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాలను వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు పంచుకోవద్దని తెలిపారు. సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్, మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్, జెండర్ స్పెషలిస్ట్ కవిత, ఎన్‌జీఓ కోఆర్డినేటర్ కోమల, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం



వేములవాడ,నవంబర్,12:ప్రజాజ్యోతి. వేములవాడ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బండి. సంజయ్ పాదయాత్రగురించిగురువారంరోజున నిర్వహించుకోవడం జరిగింది.కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే మహా పాదయాత్ర జన సమీకరణ గురించి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి చర్చించు కోవడం జరిగింది.ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా గోపాడి సురేందర్ రావు జిల్లా కార్యదర్శి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్ గుండెకార్ల లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు తిప్పరవేణి వేణి రాజు, ఎరుగొక్కుల రమేష్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్ ,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిచల్ల.నరసయ్య, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్ష లు కంసాని రాము, బిసిమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రేడ్డవేని. రాజు , ఉపసర్పంచ్ సిలువేణి ప్రశాంత్, శక్తి కేంద్రం ఇంచార్జ్ పెరంగని మల్లేశం, మండల కార్యదర్శి సంజీవ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు,గాండ్ల.తిరుపతి ,బడుగు అంజి, పడిగేల బాబు, పల్లెబోయిన నాగరాజు, అవు ధూత అఖిలేష్ , నాయకులు కొమిరె అంజన్న, జింక శేఖర్, ముడికే శ్రీనివాస్ దామోదర్ రెడ్డి, మరిపెద్ది వికాస్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తంరావు పరామర్శ



వేములవాడ,నవంబర్, 12: ప్రజాజ్యోతి.వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల కాలికి గాయమైన విషయం తెలుసుకున్నమున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు గురువారం హైదరాబాద్ నుంచి వేముల వాడకు చేరుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయననుకలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెప్పి, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అఫీషియల్ అండ్ ప్రొపె షనల్ విభాగం అధ్యక్షుడు మాసం రత్నాకర్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం ఆంజనేయులు పటేల్, శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర కార్యదర్శి వరాల దేవయ్య పటేల్, ఎర్రము ఆగయ్య పటేల్, వేములవాడ పటేల్ సంఘం అధ్యక్షుడు సారా శ్రీనివాస్ పటేల్, మాజీ పటేల్ సంఘము అధ్యక్షుడు వెలిశాల మల్లేశం పటేల్,ప్రధాన కార్యదర్శి చెక్క దేవయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గట్టేపల్లి విద్యార్థిని

- ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన రమాదేవి



సుల్తానాబాద్ నవంబర్ 12(ప్రజా జ్యోతి) మండలంలోని గట్టేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జి. రమాదేవి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. అక్టోబర్ 25న కేశవపట్నంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీల్లో ఆమె ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ నెల 13, 14, 15 తేదీల్లో సంగారెడ్డిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రమాదేవిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. అన్నపూర్ణ, ప్రణయ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

తాటి చెట్టుపై నుంచి జారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

- బాధితుడిని పరామర్శించిన గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్





జమ్మికుంట, నవంబర్ 12(ప్రజాజ్యోతి)తాటి చెట్టు ఎక్కి కల్లు గీసిన అనంతరం కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి ఓ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన గండి చంద్రమోహన్ గౌడ్ రోజువారీ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీసిన అనంతరం కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు పట్టుతప్పి కిందపడిపోయాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే కుటుంబ సభ్యులు,స్థానికులు బాధితుడిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు.విషయం తెలుసుకున్న సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆసుపత్రికి చేరుకుని బాధితుడు చంద్రమోహన్ గౌడ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.గీత వృత్తినే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న కార్మికుడికి ప్రమాదం జరగడంతో కోరపల్లి గ్రామంలో ఆందోళన వ్యక్తమైంది.

సుల్తానాబాద్ లారీ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక



సుల్తానాబాద్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం ఉత్కంఠభరిత వాతావరణంలో జరిగాయి. అసోసియేషన్‌లో మొత్తం 73 మంది సభ్యులకు ఓటు హక్కు ఉండగా, 69 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడంతో పోటీ ఆసక్తికరంగా సాగింది. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా పల్లెర్ల సంపత్, ప్రధాన కార్యదర్శిగా బోయిరి రాకేష్, ఉపాధ్యక్షుడిగా ఎండీ మోయిస్, సహాయ కార్యదర్శిగా తోట సంపత్, కోశాధికారిగా ఓర్రె అజయ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు అసోసియేషన్ సభ్యులు, లారీ యజమానులు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు అందజేశారు. అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.

బీజేపీ ఓబీసీ మోర్చా సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా ఓజ్జ సతీష్ యాదవ్



సుల్తానాబాద్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఓజ్జ సతీష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గందమళ్ల ఆనంద్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కడారి అశోక్‌రావు, పల్లె సదానందం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చాత రాజు రమేష్, ప్రధాన కార్యదర్శి మోర మనోహర్, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టవేని సదయ్య తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, అనుక్షణం శక్తివంచన లేకుండా పనిచేస్తానని, ఓబీసీ మోర్చా బలోపేతంతో పాటు పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. మరోసారి తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అమరావతి రూరల్ అదనపు ఎస్పీ



వేములవాడ,నవంబర్,12:ప్రజాజ్యోతి. రాజన్నసిరిసిల్లజిల్లావేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని మహారాష్ట్రలోని అమరావతి రూరల్ అదనపు పోలీసు సూపరింటెండెంట్ దత్తా లక్ష్మణ్ టోటేవాడ్ గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేసి, స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

విద్యార్థి దశలోనే శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

- **జిల్లా విద్యాధికారి శారద.. రాష్ట్రస్థాయి పోటీలకు నలుగురు విద్యార్థుల ఎంపిక**



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 12 ప్రజా జ్యోతి:

విద్యార్థులు విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ ఆలోచనా ధోరణిని, పరిశోధనాత్మక అభిరుచిని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి శారద సూచించారు. నూతన ఆవిష్కరణలతో భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలిచే పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో 32వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా స్థాయి ప్రాజెక్టుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని 76 పాఠశాలలకు చెందిన విద్యార్థులు 'సైన్స్ ఇన్నోవేషన్ ఫర్ సస్టైనబిలిటీ' ప్రధాన అంశంపై రూపొందించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. జిల్లా సైన్స్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కానుగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎం. నరేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి శారద మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు విలువైన విజ్ఞానాన్ని పొందాలని, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా పరిశోధనలు చేపట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలోనే శాస్త్రీయ అభిరుచిని అలవర్చుకోవాలని సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి హన్మంత్ మాట్లాడుతూ.. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమాల్లో పెద్దపల్లి జిల్లా పలుమార్లు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ ప్రాజెక్టులను న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించగా, వాటి ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు పి. వైష్ణవి (జెడ్పీహెచ్ఎస్ రాగినేడు), జి. సాకేత్ (సెయింట్ క్లెయిర్, ఎన్టీపీసీ), డి. సాయి తేజ (జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల, గోదావరిఖని), పి. అద్రీత్ (ట్రినిటీ, పెద్దపల్లి) ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, హరిప్రసాద్, న్యాయనిర్ణేతలు శంకర్, సతీష్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

- **పిల్లలను రోజూ కేంద్రాలకు పంపాలి**
- **జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **తంగళ్లపల్లి మండలం పద్మనగర్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

తంగళ్లపల్లి, నవంబర్ –12, (ప్రజా జ్యోతి) అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండలం పద్మనగర్ అంగన్వాడీ కేంద్ర నిర్మాణ పనులు పూర్తికాగా, గురువారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. అంగన్వాడి కేంద్రాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారని కొనియాడారు..సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు. వారికి బాలామృతం ప్లస్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ మోర నిర్మల, తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం, సిడిపిఓ సబిత, సూపర్వైజర్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీల విధి నిర్వహణలో ఆపరేటర్ల పాత్ర కీలకం

- **ఎంపీడీవో సురేందర్ కుమార్**

కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) గ్రామ పంచాయితీల విధి నిర్వహణలో. ఆపరేటర్ల పాత్ర కీలకం అని .ఎంపీడీవో సురేందర్ కుమార్ అన్నారు .కాల్వ శ్రీరాంపూర్ మండలానికి నూతనంగా వచ్చిన. ఆపరేటర్లు విజయ.శ్రీకాంత్. తిరుపతి .లను గురువారం రోజున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ శ్రీధర్. సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి .లతోపాటువివిధ గ్రామాల సెక్రటరీలు. మండల పరిషత్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలి

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి**



కోనరావుపేట, నవంబర్. 12(ప్రజాజ్యోతి) దేశంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలకు వాస్తవాలు వివరించి తిప్పికొట్టాలని భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు గురువారం నాడు కోనరావుపేట మండల బీజేపీ అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి, పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, చేపట్టాల్సిన కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై నాయకులు చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని, ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలనే ప్రజాస్వామ్య సూత్రానికి అనుగుణంగా ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవాలను ప్రజలకు వివరించి, ఎన్నికల వ్యవస్థపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందుతున్న తీరును గ్రామస్థాయిలో వివరించడంతో పాటు, అర్హులకు పథకాలపై అవగాహన కల్పించడం పార్టీ కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, బీజేపీ ఆధ్యాత్మిక సెల్ కో-కన్వీనర్ గొట్టె రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శులు భైరగోని సురేష్ గౌడ్, ఎక్కల దేవి జలేందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జింక వెంకటి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మోతుకూ మోహన్, ఎస్సీ మోర్చా కార్యదర్శి తంగళ్లపల్లి రాములు, మండల ఉపాధ్యక్షులు చింతల పరుశురాం, ఎడ్ల సుధాకర్, చీకటి మధు, మండల కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు తీగల జయశ్రీ, నాయకులు తీగల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

బొగ్గు నాణ్యతతోనే సింగరేణికి మనుగడ

- ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్
- రామగుండం రీజియన్ క్వాలిటీ జీఎం వెంకట రమణ



గోదావరిఖని, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో క్వాలిటీ విభాగం ఆధ్వర్యంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు 2026 ఈ నెల 12నుండి వరకు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్,రామగుండం రీజియన్ క్వాలిటీ జీఎం జె.వెంకటరమణ హాజరై క్వాలిటీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా క్వాలిటీ అవగాహన కరపత్రాలను పంపిణీ చేసి ఉద్యోగులందరిచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ మార్కెట్‌లో వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారానే సంస్థ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు.గనుల్లో బొగ్గు వెలికితీసే సమయంలో బండ,మట్టి,షేల్ లేయర్లను వేరుచేస్తూ మంచి గ్రేడ్ బొగ్గును లోడింగ్ చేయాలని సూచించారు.ఇప్పటికేజిడికె-2ఏ గనిలో షేల్ లేయర్‌ను వేరు చేస్తూ నాణ్యతను పెంచుకున్నారని,జిడికె-1 ఇంక్లైన్‌లో మంచి నాణ్యతగల బొగ్గును అందిస్తుండటంతో స్థానిక వినియోగదారులు పోటీపడి మరీ రోజుకు సుమారు 500 టన్నుల బొగ్గును కొనుగోలు చేస్తున్నారని అభినందించారు.ప్రతి పని ప్రదేశంలో సూపర్‌వైజర్ నుండి షావెల్ ఆపరేటర్ వరకు అందరూ సమష్టి కృషితో తమ బాధ్యతలను నిర్వర్తిస్తేనే నాణ్యత ప్రమాణాలను మరింత పెంచగలమని పేర్కొన్నారు.అనంతరం రామగుండం రీజియన్ క్వాలిటీ జీఎం వెంకటరమణ మాట్లాడుతూ ప్రైవేటు బొగ్గు ఉత్పత్తి సంస్థలు తక్కువ ధరలకు బొగ్గును విక్రయిస్తున్న నేపథ్యంలో తీవ్రమైన మార్కెట్ పోటీని తట్టుకుని వినియోగదారులను కాపాడుకోవాలంటే నాణ్యత ఒక్కటే మార్గమని,క్షేత్ర స్థాయి నుండి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిడికే 1అండ్3,2అండ్2A, ఓసిపి-5,జీడీకే 11 ఇంక్లైన్ అన్ని గనులు డిపార్ట్‌మెంట్ లలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కె.చంద్రశేఖర్,ఏజీఎం (ఈ అండ్ ఎం) కాశీ విశ్వేశ్వరరావు,యస్.ఓ.యం (క్వాలిటీ) బ్రహ్మాజీ రావు,డీజీఎం (ఫైనాన్స్) ధనలక్ష్మి బాయి,పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి,అధికారులు మోహన్ రావు, కర్ణ, వేణు,సురేష్, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రతినిధి క్రాంతి కుమార్,ఏఐటీయూసీ ప్రతినిధి ఇజ్జగిరి రాజుతో పాటు వివిధ విభాగాల అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

- సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు



రామగిరి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): సింగరేణిలో నిర్దేశించిన బొగ్గు, ఓవర్ బర్డెన్ (ఓబీ) ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సాధించడంతో పాటు కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. గురువారం రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-1 ఉపరితల గనిని సందర్శించి వ్యూ పాయింట్ నుంచి బొగ్గు, ఓబీ వెలికితీత పనులను పరిశీలించిన ఆయన,అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు, రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ టి. లక్ష్మీపతి గౌడ్‌తో పాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొగ్గు, ఓబీ ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, జీడీకే-10 గని పనుల పురోగతిని సమీక్షించడంతో పాటు ఓసీపీ-1, 2, 3 ఉపరితల గనులు, వకీల్‌పల్లి భూగర్భ గనిలో చేపడుతున్న విస్తరణ పనులు, యంత్రాల పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పనులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఉత్పత్తి ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ, భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అధికారుల సమన్వయం, కార్మికుల భాగస్వామ్యంతో భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ. ఉదయభాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి. ఫ్యాటింగ్, జె. రాజశేఖర్, వకీల్‌పల్లి గని ఏజెంట్ నెహ్రూ, ప్రాజెక్ట్ ఇంజినీర్లు జ్ఞాన సంబంధం, ప్రకాష్, ఐఈడీ జీఎం బి.టి. మురళీకృష్ణ, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, ఎస్టేట్స్ అధికారి కె. ఐలయ్య, మేనేజర్ రావుల పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్, సర్వే అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐకెపి కేంద్రాలకు దూరమవుతున్న రైతులు!

- గతంలో ధాన్యంతో కళకళ.. నేడు కొనుగోళ్లు లేక వెలవెల



ఇల్లంతకుంట నవంబర్ 12(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో గతంలో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు ఐకెపి కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలివచ్చేవారు.దీంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం రాశులతో కళకళలాడేవి. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గతంలో రైతులతో రద్దీగా కనిపించిన ఐకెపి కేంద్రాలు నేడు రైతులు,ధాన్యం లేక వెలవెలబోతున్నాయి.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించేందుకు గతంలో రైతులు ఆసక్తి చూపేవారు.కానీ ప్రస్తుతం రైతులు ఐకెపి కేంద్రాల్లో ధాన్యం విక్రయించేందుకు ముందుకు రావడం లేదు. అసలు రైతులు కొనుగోలు కేంద్రాలకు ఎందుకు దూరమవుతున్నారు? ప్రైవేటు వ్యాపారుల వైపు మొగ్గు చూపుతున్నారా? లేక కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులే ఇందుకు కారణమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులు ఐ కె పి కేంద్రాల్లో ధాన్యం విక్రయించకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత.. సామాజిక భద్రతకు భరోసా

- ఒంటరి మహిళలు, వితంతువులకు,దివ్యాంగులకు ఆర్థిక అండగా చేయూత పింఛన్
- మునిసిపల్,చైర్మన్,పుల్కాం. రాజు



వేములవాడ,నవంబర్,12:ప్రజాజ్యోతి. తెలంగాణరాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశపెట్టిన చేయూత పింఛన్ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడనియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ విషయంలో ముందు వరుసలో ఉందని ప్రజల సంక్షేమం అభివృద్ధి వారి శ్రేయస్సు కోసం కృషి చేసే వ్యక్తి శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌అని చేయూత పింఛన్ పథకం పేదలు,వృద్ధులు, దివ్యాంగులతో పాటు వితంతువులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించే గొప్ప సంక్షేమ కార్యక్రమమని భర్తను కోల్పోయి కుటుంబ బాధ్యతలను ఒంటరిగా నిర్వహిస్తున్న వితంతు మహిళలకు,కుటుంబ అండదండలు లేకుండా జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలకు ఈ పింఛన్లు ఎంతో తోడ్పాటును అందిస్తాయని మహిళలు ఆర్థిక ఇబ్బందులతో సతమతం కాకుండా గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం చేయూత అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి వితంతువు, ఒంటరి మహిళకు, దివ్యాంగులకు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అర్హులైన పేదలకు అండగా నిలుస్తోందని,పింఛన్ ద్వారా లబ్ధిదారులకు నెలవారీ ఆర్థిక సహాయం అందడం వారి జీవనానికి భరోసానిస్తుందని అన్నారు ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ ,డి ఆర్ డి ఓ లక్ష్మీనారాయణ , కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ లోకేష్ ,మేనేజర్ సంపత్ రెడ్డి,ఎంపీడీవోలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు,వివిధ గ్రామాల సర్పంచులు,కో ఆప్షన్ సభ్యులు,ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు సాన్వి విద్యార్థిని

- సాన్వి కాలేజ్ చైర్మన్ ఎర్రం శెట్టి మునీందర్



కొత్తపల్లి నవంబర్ 12, (ప్రజాజ్యోతి) ఈ నెల 18వ తేదీ నుంచి చండీగఢ్లో జరి గే ఎస్ జి ఎఫ్ అండర్ 19 సాఫ్ట్‌బాల్ జాతీయ క్రీడలకు తెలంగాణ తరపున క రీంనగర్ రేకుర్తి సాన్విజూనియర్ కళాశాలకు చెందిన కట్కూరి తేజాని ఎంపికై నట్లు జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థిని కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ తో కలిసి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బన్సీలాల్ ఘనంగా సన్మానించారు. సాన్వి కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ మాట్లాడుతూ విద్యార్థి లు క్రీడల్లో మరింత కష్టపడి జాతీయస్థాయిలో మరిన్ని పథకాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్, రత్నాకర్ కోచ్ లు నవ్య కొప్పుల గంగాధర్ లక్ష్మణరావు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

21 లక్షల సీఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం



కరీంనగర్ టౌన్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) నగరంలోని మూడు ప్రభుత్వ పాఠశాలల్లో సీఎస్ఆర్ మలయప్ప ఫౌండేషన్ రూ.21 లక్షల నిధులతో నిర్మించిన ఆధునిక మరుగుదొడ్లను మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రారంభించారు.గురువారం కొత్తపల్లి, మల్కాపూర్, చింతకుంట శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలను వారు సందర్శించి, విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలను పంపిణీ చేసి, పాఠశాలల్లో విద్యా బోధన, మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ నిధులతో ఈ-క్లాస్‌రూమ్‌లు, కంప్యూటర్లు, ఫర్నిచర్ తదితర సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే పదో తరగతి విద్యార్థులకు కేంద్ర మంత్రి సహకారంతో సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక



కరీంనగర్ టౌన్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి)తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ వాలీబాల్, హ్యాండ్‌బాల్ పోటీలకు పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు.కేశవపట్నంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పారమిత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఈ.రక్షిత్ అండర్–14 బాలుర విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సంగారెడ్డి జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నాడు.అదేవిధంగా సిరిసిల్లలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో 10వ తరగతి విద్యార్థిని సి.హెచ్. భువన, 9వ తరగతి విద్యార్థిని ఏ. మోక్షజ్ఞ అండర్– బాలికల విభాగంలో ప్రతిభ చాటారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై మహబూబ్‌నగర్ జిల్లాలో జరగనున్న హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, కె. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, రబీంద్రపాత్రో, భవానీ, నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్. రాజు, సాజన్, గౌతమ్, శ్రీనివాస్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

- బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్‌కు బెయిల్ ఇచ్చిన నాంపల్లి కోర్టు
- స్ఫూర్తిదాయకమైన న్యాయపోరాటం చేసి అక్రమ కేసు మీద గెలిచిన బీఆర్ఎస్ లీగల్ సెల్



తిమ్మాపూర్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి):–తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్ సిరికొండ శ్యాం సుందర్‌రావును అరెస్టు చేయించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం సాయంత్రం శ్యాంసుందర్‌రావును సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన జడ్జి శ్యాం సుందర్‌రావు రిమాండ్‌ను తిరస్కరించారు. ఆయనను విడుదల చేయాలని ఆదేశించారు. దీంతో బీఆర్ఎస్ లీగల్ సెల్ చేసిన న్యాయపోరాటం ఫలించింది. అక్రమ కేసు మీద గెలుపు సాధించిన బీఆర్ఎస్ లీగల్ సెల్‌కు అభినందనలు వ్యక్తమవుతున్నాయి. తనను అరెస్టు చేసి వెంటనే స్పందించి, తనకు బెయిల్ వచ్చేలా కృషి చేసిన మాజీ ఎంపీ వినోద్, మాజీ రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ.రామాకృష్ణారావు, హైకోర్టు లాయర్, బీఆర్ఎస్ లీగల్ సెల్ అడ్వకేట్ లలిత, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌డ్‌కు శ్యాం సుందర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్సీకి వ్యతిరేకంగా పోస్టు పెట్టారని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఆర్.రామకృష్ణ కాలనీకి చెందిన సిరికొండ శ్యాం సుందర్‌రావును హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు బుధవారం సాయంత్రం అరెస్టు చేశారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కేటీఆర్‌పై చేసిన ఆరోపణలను ఖండిస్తూ ఆయన ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టారు. బల్మూరి వెంకట్ భార్యపై కూడా పోస్టులు పెట్టిన నేపథ్యంలో ఆమె హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేసి శ్యాం సుందర్‌రావును అరెస్టు చేశారు.

కళాకారులను కించపరిస్తే సహించేది లేదు..

- ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ చూస్తూ ఊరుకోదు!
- తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సత్తార్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 12 (ప్రజాజ్యోతి) కళాకారులు అనేవారు కేవలం పాటలు పాడేవారు, ఆటలు ఆడేవారు మాత్రమే కాదు. సమాజంలోని సమస్యలను తమ గళం ద్వారా ప్రజల ముందుకు తీసుకెళ్లే సామాజిక చైతన్యవంతులు. తమ కళను సమాజ మార్పు కోసం అంకితం చేసే వ్యక్తులు. అలాంటి కళాకారుల వ్యక్తిత్వాన్ని,గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం అత్యంత బాధాకరమైన విషయం అని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి ఎండి సత్తార్ అన్నారు,ఇటీవల అమెరికాలో నివసిస్తున్న ఎన్నారై రాజు బోడ, సింగర్ మధుప్రియ, యాంకర్ శివజ్యోతి గురించి చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ తీవ్రంగా ఖండిస్తోంది. ఎలాంటి ఆధారాలు లేకుండా, వ్యక్తిగత అభిప్రాయాల పేరుతో నోటికి వచ్చినట్లు మాట్లాడటం,అసభ్యకరమైన పదజాలంతో కళాకారులను దూషించడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు.మధుప్రియ ప్రయాణం ఒక పాటతో మొదలైనది కాదు.ఒక సామాజిక చైతన్యంతో మొదలైందన్నారు .కేవలం ఆరేళ్ల వయసు నుంచే వేదికలపై తన గళాన్ని వినిపిస్తూ, పాటల ద్వారా సమాజాన్ని మేల్కొలిపిన కళాకారిణి సింగర్ మధుప్రియ. తన పాటలతో అనేక సామాజిక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లింది.ఎన్నో వేదికలపై తన ప్రతిభను చాటుకుంది. అలాంటి కళాకారిణి వ్యక్తిత్వాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదు.అదేవిధంగా, సామాజికంగా ఎన్నో పరిమితులు, సవాళ్లను అధిగమించి యాంకర్‌గా ఎదిగి తెలంగాణ ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న శివజ్యోతి పట్ల కూడా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాం.

›» కళాకారుడికి రాజకీయ స్వేచ్ఛ ఉంటుంది.. అతని కళను శాసించే అధికారం ఎవరికీ లేదు!

ఒక కళాకారుడు ఏ రాజకీయ పార్టీకి పాట పాడాలి? ఏ పార్టీ కోసం గళం వినిపించాలి? ఏ భావజాలాన్ని తన పాటలో వ్యక్తపరచాలి? అనేది పూర్తిగా ఆకళాకారుడి వ్యక్తిగత నిర్ణయం.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంది. కళాకారులకు కూడా ఆ హక్కు ఉంది.తెలంగాణలో అనేకమంది కళాకారులు వివిధ రాజకీయ పార్టీల కోసం పాటలు పాడుతున్నారు. కొందరు ఒక పార్టీకి, మరికొందరు మరో పార్టీకి, ఇంకొందరు అన్ని పార్టీల కార్యక్రమాలకు తమ కళను అందిస్తున్నారు. అది వారి వృత్తిపరమైన ఎంపిక, వ్యక్తిగత స్వేచ్ఛ.రాజకీయ అభిప్రాయాలు వేరుగా ఉండవచ్చు. సిద్ధాంతాలు వేరుగా ఉండవచ్చు. ఒకరి అభిప్రాయంతో మరొకరు ఏకీభవించకపోవచ్చు. కానీ అందుకు ప్రతిగా వ్యక్తిగత దూషణలకు దిగడం, కళాకారుల గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం చేయడం మాత్రం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.ఇది ఒక్క మధుప్రియ, శివజ్యోతి సమస్య మాత్రమే కాదు.. యావత్ కళాకారుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అని ఎండి సత్తార్ అన్నారు ఒక కళాకారుడిని అవమానిస్తే రేపు మరొక కళాకారుడిని అవమానించే పరిస్థితి వస్తుంది. ఇలాంటి ధోరణులను ఇప్పుడే అడ్డుకోవాల్సిన బాధ్యత కళాకారుల సంఘాలపై ఉంది. కళాకారులు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, ఏ ప్రాంతానికి చెందిన వారైనా, ఏ వర్గానికి చెందిన వారైనా వారి గౌరవాన్ని కాపాడటం మా బాధ్యతగా భావిస్తున్నాం.ఈ నేపథ్యంలో రాజు బోడ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ డిమాండ్ చేస్తోంది. సంబంధిత వ్యాఖ్యలపై పూర్తి విచారణ జరిపి, చట్టానికి విరుద్ధంగా ఏమైనా జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పోలీసు శాఖను కోరుతున్నాం.వ్యక్తిగత విమర్శలకు, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనకు మేము వ్యతిరేకం కాదు. కానీ అసభ్య పదజాలంతో వ్యక్తిత్వహననం చేయడం,కళాకారుల గౌరవాన్ని దెబ్బతీయడం మాత్రం సహించేది లేదు.కళాకారుడికి కష్టం వస్తే అండగా నిలబడటం మా బాధ్యత.. కళాకారుడి హక్కులకు భంగం కలిగితే పోరాడటం మా కర్తవ్యం!తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఏర్పాటైన ప్రధాన లక్ష్యమే కళాకారుల ఐక్యత,అభ్యున్నతి,హక్కుల పరిరక్షణ. కళాకారులకు ఏ ఆపద వచ్చినా, ఎలాంటి అన్యాయం జరిగినా, వారి హక్కులకు భంగం కలిగినా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ అండగా నిలుస్తుంది.గుర్తుంచుకోండి.. కళాకారుడి గొంతును అవమానించవచ్చు అనుకోవద్దు. ఆ గొంతు వెనుక ఒక సమాజం ఉంది.. ఒక కళా ప్రపంచం ఉంది.. వేలాది కళాకారుల ఆత్మగౌరవం ఉంది !కళాకారుల ఐక్యతే మా బలం.కళాకారుల ఆత్మగౌరవమే మా లక్ష్యం. వారి హక్కుల పరిరక్షణే మా పోరాటం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు ఫోక్ ఇండస్ట్రీ ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య , ఎడమల శ్రీధర్ రెడ్డి శ్రీరామ్ రామచంద్రం విశ్వరాజు మహేష్‌సాంబారి నవీన్‌కాయితోజు ప్రవీణ్‌నక్క శ్రీకాంత్‌వేముల సతీష్‌శ్రీరామ్ మహేందర్ పులి శ్రీనివాస్ సాంబారి రాజు తదితరులు పాల్గొన్నారు.

సుద్దాలలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

■ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



కోనరావుపేట, నవంబర్. 12(ప్రజాజ్యోతి)రైతులు పండించిన పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర అందించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని కావేరి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లతో పాటు కొనుగోలు కేంద్రంలో కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పత్తిలో తేమ శాతం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్,తహసిల్దార్ వరలక్ష్మి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ లు బొమ్మాన భాస్కర్ రావు, చేపూరి గంగాధర్,మండల అధ్యక్షులు మానుక సత్యం, ఎఎంసి డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, ఉప్పుల రాజు,మల్లారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నరసయ్య యాదవ్,డైరెక్టర్లు సుంకరి రెడ్డి, నీరటి సంజీవ్, జగిడి బాపూరెడ్డి, ఉప్పుల గంగ య్య, మైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు,పాలకవర్గ సభ్యులు, రమేష్,విజయ్,కనకసిద్దిరములు,ఆత్మ కమిటీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

›» భూముల రీ సర్వే ప్రక్రియ పరిశీలన



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, ఖచ్చితత్వంతో వివరాలు సేకరిస్తూ నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలో భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని దానికి అనుగుణంగా రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులన్నారు. పరిశీలనలో తహసీల్దార్ వరలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్,డీఐ రాజేంద్రప్రసాద్,సర్వేయర్, తదితరులు ఉన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం పెంచాలి





- మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం
- నేర సమీక్షలో సీపీ గౌస్ ఆలం ఆదేశాలు

కరీంనగర్ క్రైం, నవంబర్ 12, (ప్రజాజ్యోతి): పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పోలీస్ అధికారులను ఆదేశించారు.మహిళలు,చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అక్టోబర్ నెల నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు..పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు మహిళలపై జరిగే నేరాల దర్యాప్తులో జాప్యం చేయొద్దని, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు.నూతన నేర న్యాయ చట్టాల అమలుపై అధికారులు అవగాహన పెంచుకోవాలని,ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్,ఈ–సమన్స్, ఈ–సాక్ష్య,సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థలను సమర్థంగా వినియోగించాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.గంజాయి, డ్రగ్స్,పీడీఎస్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాతో పాటు జూదంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .ప్రజావాణి, ఆన్‌లైన్ పిటిషన్లను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని,డయల్ 100, 112కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు.ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలు అందించాలని పేర్కొన్నారు.ఆస్తి సంబంధిత నేరాలు, సంచలనాత్మక కేసులను ఛేదించిన పలువురు పోలీస్ అధికారులు,సిబ్బందికి కమిషనర్ ప్రశంసా పత్రాలు,నగదు రివార్డులు అందజేసి అభినందించారు.ఈ సమావేశంలో ఏసీపీలు శ్రీనివాస్ జి,వెంకటస్వామి,యాదగిరి స్వామి, విజయకుమార్,స్వామి,శ్రీనివాస్,మాధవి,వాసాల సతీష్‌తో పాటు పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు,ఎస్ఐలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బావులను పుడ్చి రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలి

- సొల్లు అజయ్ వర్మ సర్పంచ్ మునుకుల కొండాపూర్



తిమ్మాపూర్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): ప్రమాదకరంగా ఉన్న బావులను పుడ్చి రైతుల కు నష్టపార్యారం ఇప్పించాలని ఎమ్మెల్యే ను కోరిన సర్పంచ్ వివరాల్లోకి వెళితే గన్నేరువరం మండల పర్యటనలో భాగంగా గునుకుల కొండాపూర్ లో గునుకుల గోపాల్ రెడ్డి దొమ్మటి మల్లయ్య కొంకటి అంజయ్య వ్యవసాయ బావులను కూల్చాలని కోరడం జరిగింది. పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ బావులు ప్రమాదకరంగా ఉన్నందున బావులను పుడ్చి రైతుకు నష్టపార్యారం ఇప్పించాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది మా గ్రామానికి 10ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు ఇంకా చాలా పేదవాళ్ళు ఉన్నారు అన్న ముఖ్యంగా ఇల్లు లేని పేదలకు కొంతమందికి ఇవ్వాలని అడగడం జరిగింది వెంటనే స్పందిస్తూ తప్పకుండా ఇస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

బిజెపి పార్టీ ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడిగా పని నరేష్ నియామకం

- బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు .చిలువేరి సంపత్ కుమార్.



కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. పని నరేష్ ను. బిజెపి పార్టీ ఓబిసి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా పని నరేష్ మాట్లాడుతూ. నా నియమకానికి సహకరించిన. బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ కు.పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ కు. పార్టీజిల్లా అధ్యక్షుడు కరే సంజీవరెడ్డికి .ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చేత రాజు రమేష్ లకు. బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిల్లల మర్రి రాములకు కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో పదవి కట్టబెట్టినందుకు పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తా అన్నారు .

సైన్స్ నిత్య జీవితంలో అనేక సమస్యలకు పరిష్కారం

- - మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి



మంథని, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలకు, తరగతి గదులకే పరిమితం కాదని, మన నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలను చూపే గొప్ప సాధనమని మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి అన్నారు. మంథని మండలం అరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి హాజరై చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, పరిశీలనా శక్తిని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడమే సైన్స్ విద్య ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా దాని వెనుక ఉన్న కారణాలను తెలుసుకోవాలని, మూఢనమ్మకాలను పారద్రోలి హేతుబద్ధంగా ఆలోచించే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి, అభిరుచిని పెంచుకోవడంతో పాటు నిత్యజీవితంలో జరిగే సంఘటనలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని తెలిపారు. ప్రశ్నించడం, ప్రయోగాలు చేయడం, వాటి ఫలితాలను విశ్లేషించడం, ఆధారాలతో నిరూపించడం ద్వారానే నిజమైన శాస్త్రీయ విజ్ఞానం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇలాంటి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో దాగి ఉన్నప్రతిభను వెలికితీయడంతో పాటు సృజనాత్మకత, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షల ద్వారా విద్యార్థులకు శాస్త్రీయ అంశాలపై అవగాహన పెరుగుతుందని, పోటీతత్వం అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు, సీఆర్‌పీ మల్లయ్య, ఉపాధ్యాయులు సువార్త, పద్మజ, శ్రీవాణి, శ్రీలత, సహిందర్, రాజుతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- ఆసుపత్రి, గ్రంథాలయం, స్టడీ సర్కిల్ హామీలపై స్పష్టత ఇవ్వాలి
- గట్టెపల్లి దీపక్



తిమ్మాపూర్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా pమాన కొండూర్ నియోజకవర్గంలోని అల్గునూర్ గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని BRS పార్టీ 8వ డివిజన్ యువజన అధ్యక్షుడు గట్టెపల్లి దీపక్ డిమాండ్ చేశారు. అల్గునూర్ గ్రామంలో ఆసుపత్రి, గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే స్వయంగా హామీ ఇచ్చారు. అలాగే నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి మండలంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ హామీల అమలుపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉంది.అల్గునూర్ వంటి అభివృద్ధి చెందుతున్న గ్రామానికి మెరుగైన వైద్య సదుపాయాలు ఎంతో అవసరం. చిన్నచిన్న అనారోగ్య సమస్యలకే ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగా ఆసుపత్రి ఏర్పాటు చేయాలి. అత్యవసర వైద్య సేవలు, వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.అదేవిధంగా విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పించాలి. స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి నిపుణులతో శిక్షణ అందించాలి.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మా ప్రశ్నలుఅల్గునూర్ ఆసుపత్రి నిర్మాణానికి స్థలం ఎక్కడ కేటాయించారు ఆసుపత్రి నిర్మాణానికి నిధులు ఎప్పుడు మంజూరు చేస్తారు గ్రామంలో గ్రంథాలయ నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు నిరుద్యోగ యువత కోసం స్టడీ సర్కిల్ ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? ఈ మూడు హామీల అమలుకు నిర్దిష్ట గడువు ఎప్పుడు ప్రకటిస్తారు? అల్గునూర్ గ్రామానికి ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక ఎప్పుడు విడుదల చేస్తారు ప్రజలకు హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా వాటిని అమలు చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత. అల్గునూర్ గ్రామ ప్రజలు అడుగుతున్న ఈ ప్రశ్నలకు ఎమ్మెల్యే ను కోరారు.

కంప్యూటర్ విద్యతో చిన్నారుల్లో సృజనాత్మకత, ఆసక్తి పెరుగుతాయి: ఎంఈఓ





గంగాధర 12/నవంబర్/2026: (ప్రజాజ్యోతి): ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టడం ద్వారా చిన్నారుల్లో సృజనాత్మకతతో పాటు సాంకేతిక (టెక్నికల్) విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని గంగాధర మండల విద్యాధికారి డాక్టర్ వై. మల్లికార్జున్ అన్నారు. అంతేకాకుండా, కంప్యూటర్ విద్య పట్ల విద్యార్థులకు ఉండే అనురక్తి వల్ల పాఠశాలల్లో హాజరు శాతం కూడా గణనీయంగా పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఏఐక్సల్ ల్యాబ్స్' ను బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏంఈఓ మాట్లాడుతూ.. చిన్న తనం నుండే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు సాయి మణికంఠ విద్యార్థిని ఎంపిక



ధర్మారం, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): ధర్మారం మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్‌కు చెందిన 9వతరగతి విద్యార్థిని టి. మహన్య రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 11న కరీంనగర్‌లో నిర్వహించిన 70వ ఎస్జీఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్–14 హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించింది. ఈ నెల 13 నుంచి 15 వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, ఎండీ జైన రమాదేవి, పీఈటీ సాయికుమార్, ఉపాధ్యాయులు మహన్యను అభినందించారు.

మధ్యాహ్న భోజన కార్మికురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- **దేవేంద్ర కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి**



కోనరావుపేట, నవంబర్. 12 (ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు మాట్ల దేవేంద్ర గురువారం మృతి చెందడంతో గ్రామం లో విషాదం నెలకొంది. ఆమె అంత్యక్రియల్లో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు జవ్వాజి విమల పాల్గొని మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జవ్వాజి విమల మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికురాలు మాట్ల దేవేంద్ర మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. దేవేంద్ర కుటుంబానికి న్యాయం జరిగేలా స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్ చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులు కవిత, రాధ, లక్ష్మి, వసంతతో పాటు వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు పాల్గొని దేవేంద్రకు ఘనంగా నివాళులర్పించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సుతారి సంఘం నాయకులు, వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొని మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపారు.

టీఆర్ఎస్ నూతన కమిటీ ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం





మల్లాపూర్, నవంబరు 12, ప్రజాజ్యోతి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ మల్లాపూర్ మండల నూతన కమిటీ సభ్యులు గురువారం మండల స్థాయి అధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అలువల శ్రీకాంత్, తహసీల్దార్ రామచందర్‌ను కలిసి శాలువాలతో సత్కరించారు. నూతనంగా నియమితులైన టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేశెట్టి కిరణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు మైలారం గౌతమ్, ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు, సంయుక్త కార్యదర్శి ఆరెల్లి మహేష్, సురకంటి వినోద్‌రెడ్డి, బండి రాజు, శ్రీనివాస్ యాదవ్, కొండ మధు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండి లక్ష్య సాధనకు కష్టపడాలి

- **డీసీపీ భూక్య రామ్‌రెడ్డి**



రామగిరి, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) : విద్యార్థి దశ జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే మంచి అలవాట్లు, క్రమశిక్షణ, పట్టుదలతో చదువుపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పెద్దపల్లి డీసీపీ భూక్యరామ్‌రెడ్డి అన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయని, వాటి జోలికి వెళ్లకుండా లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. గురువారం రామగిరి మండలం చందనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, టూటౌన్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రగ్స్ దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత, చెడు అలవాట్ల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన డీసీపీ భూక్యరామ్‌రెడ్డి, ప్రవచనకర్త ఎస్పీ నాయక్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికే కాకుండా విద్యాభ్యాసం, వ్యక్తిత్వ వికాసం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. జీవితంలోని తొలి 20 సంవత్సరాలను చదువు, జ్ఞానం, నైపుణ్యాల అభివృద్ధికి కేటాయించాలని, విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఏషియన్ గేమ్స్, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో రాణించాలన్నా విద్యార్థి దశ నుంచే నిరంతర సాధన, కృషి అవసరమన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా లేదా అక్రమంగా సరఫరా చేస్తున్నా విద్యార్థులు స్వయంగా వారిని ఎదుర్కోకుండా పోలీసులకు లేదా 112 అత్యవసర నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. తమ కుటుంబ సభ్యులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా విద్యార్థులు చైతన్యం కల్పించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువు, క్రమశిక్షణ, ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పిలుపునిచ్చారు. నాయకులు రోడ్డ శ్రీను, జగదీశ్వర రావు పాల్గొన్నారు.

మట్టి పాత్రలనే వాడండి వ్యాధులను దూరం చేసుకోండి

- **తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టీ.కే. శ్రీనివాస్**



మంథని, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): నేటి సమాజం ప్లాస్టిక్ , అల్యూమినియం తదితర వంట పాత్రలను ఉపయోగించడంతో క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని అందుచేత మట్టి పాత్రలను వాడి వ్యాధుల నుండి ప్రజలు దూరంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టీ.కే. శ్రీనివాస్ అన్నారు. కుంబార్ స్వశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామోద్యోగ వికాస్ యోజన పథకం కింద కుమ్మర యువకులకు వృత్తి శిక్షణ ఇచ్చి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునే కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడ జయంత రావు నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా స్థాయిలో మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో 20 మంది యువకులకు కుమ్మర కులవృత్తి పై శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.కే .శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజం ప్లాస్టిక్, అల్యూమినియం తదితర వంట పాత్రలను ఉపయోగించడంతో క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని అందుచేత మట్టితో చేసిన వంట పాత్రలను వాడితే క్యాన్సర్ తదితర వ్యాధులు దరి చేరవని సైంటిస్టులు తెలుపుతున్నారని అన్నారు. అందుకే పూర్వీకులు మట్టి పాత్రలను వాడి అనేక వ్యాధుకు ప్రజల దూరంగా ఉండేవారని ప్రస్తుత తరుణంలో ప్లాస్టిక్ ఉపయోగంతో అనేక వ్యాధులకు బారిన ప్రజలు పడుతున్నారని అన్నారు. అందుచేత కుమ్మర కులవృత్తి ని కాపాడటం తో పాటు మట్టి పాత్రలతో చేసిన పాత్రలను వాడిన వారికి పలు వ్యాధుల నుండి ఉపశమనం కలుగుతుందని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కే శ్రీనివాస్ అన్నారు. కుమ్మర కులవృత్తి పై శిక్షణ పొందుతున్న యువకులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని అధునాతన మట్టి పాత్రలను తయారు చేసి ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఆషాడపు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటికనపల్లి రవీందర్, శిక్షణ శిబిరాల ఇన్స్ట్రక్టర్ రాతిపల్లి నగేష్, కుమ్మర సంఘం ప్రతినిధులు రేపాక శంకర్ ,రేపాక రాములు కల్వచర్ల రాజేందర్, ఇందారపు రాజు, రేపాక శ్రీనివాస్ ,రేపాక మల్లయ్య, గొల్లపల్లి శ్రీనివాస్, ఉప్పుల రవీందర్ ,గొల్లపల్లి రవళి, తో పాటు శిక్షణ పొందే కుమ్మర యువకులు పలువురు పాల్గొన్నారు.

57 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



జగిత్యాల, నవంబర్ 12, ప్రజా జ్యోతి.. జగిత్యాల పట్టణానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన రూ.57 లక్షల విలువైన చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత, సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అలాగే చింతకుంట, మోతె చెరువుల అభివృద్ధికి ఒక్కో చెరువుకు రూ.3 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా నూతన పెన్షన్లు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్య, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, తహసీల్దార్ రామ్మోహన్, టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, అడువాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతతో గ్రామానికి కొత్త కళ



మల్లాపూర్, నవంబర్ 12, ప్రజాజ్యోతి మండలంలోని సిరిపూర్ గ్రామంలో గురువారం వారపు సంతను గ్రామ సర్పంచ్ పెంట సౌజన్య, శ్రీనివాస్ ప్రారంభించారు. మండలంలోని రైతులు పండించిన పంటలు, కూరగాయలను నేరుగా విక్రయించుకునేందుకు ఈ సంతను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి గురువారం సిరిపూర్ లో వారపు సంత నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీంతో రైతులకు తమ పంటలను విక్రయించుకునేందుకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం కలగడంతో పాటు గ్రామ ప్రజలకు తాజా కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందుబాటులోకి రానున్నాయి. వారపు సంత ఏర్పాటుపై రైతులు, గ్రామస్థులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమ నాగార్జున రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్, సమాజం, సంస్కృతి, సంప్రదాయాలపై విస్తృత చర్చ

- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆరూరి మహేందర్‌తో బొల్లి స్వామి భేటీ



ధర్మారం, నవంబర్ 12(ప్రజా జ్యోతి న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ ఖగోళ శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ఆరూరి మహేందర్‌ను మాజీ ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సైన్స్, సమాజం, సంస్కృతి, సంప్రదాయాలు, శాస్త్రీయ దృక్పథంపై విస్తృతంగా చర్చించారు. సూర్యుడు, గ్రహాలు, విశ్వంలోని శక్తులపై జరుగుతున్న పరిశోధనలు, మానవ జీవితంపై ఖగోళ శాస్త్ర ప్రభావం తదితర అంశాలను చర్చించారు. సమాజంలో మూఢనమ్మకాలను తొలగించి ప్రజల్లో ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ ఆలోచన, సామాజిక చైతన్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో ప్రముఖ జానపద కళాకారులు డాక్టర్ అందె డప్పు భాస్కర్ ఉస్తాద్, పెరిణి ఉస్తాద్ ధరావత్ రాజ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు. శాస్త్ర విజ్ఞానం, కళలు, సంస్కృతి ప్రజల్లో చైతన్యం, ఆత్మగౌరవం, సమానత్వ భావనను పెంపొందించేలా ఉండాలని వారు పేర్కొన్నారు. కళలు, సంప్రదాయాలను సమాజ అభ్యున్నతికి ఉపయోగించుకోవాలని చర్చించారు.

మూడేళ్ల చిన్నారి అదృశ్యం

- ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి



ముస్తాబాద్: నవంబర్ 12 (ప్రజా జ్యోతి): ముస్తాబాద్ పట్టణంలోని నవజ్యోతి పాఠశాల పక్కన ఉన్న గుడిసెలో నివాసం ఉంటున్న అమ్ములు అనే మూడేళ్ల చిన్నారి అదృశ్యమైంది. గురువారం రోజున ఉదయం 8 నుంచి 9 గంటల మధ్యగుడిసెనుంచిబయటకు వెళ్లిన చిన్నారి తిరిగి ఇంటికి రాలేదు. చిన్నారి పోతుగల్, ఆవునూరు పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం అందుతోంది. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఎవరైనా ఈ చిన్నారిని చూసినా, ఆచూకీ తెలిసినా వెంటనే ముస్తాబాద్ ఎస్సై గారికి సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు, పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారి ఆచూకీ గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మనవి.ముఖ్య గమనిక: చిన్నారి మూడేళ్ల పాప కావడంతో వెంటనే 112కు కూడా సమాచారం ఇవ్వండి.సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయండి. అలస్యం చేయకుండా గాలింపు చర్యలు చేపట్టడం ముఖ్యం.

ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ఎగవేత ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

›» రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌ను కలిసిన పి ఆర్ జీ టి ఏ రాజన్న సిరిసిల్ల టీం



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 11 ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వివిధ గురుకుల పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్న 24మంది ఉపాధ్యాయులకు దాదాపుగా 8 లక్షల రూపాయలు ఎగకొట్టి, ఈ పి ఎఫ్ ఖాతాలో జమ చేయకుండా వేధిస్తున్న వివిధ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని పి ఆర్ జీ టి ఏ రాజన్న సిరిసిల్ల టీం తరపున జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి ఆర్ జీ టి ఏ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రెసిడెంట్ శంకర్ బాబు, వైస్ ప్రెసిడెంట్ కవిత, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల, సెక్రటరీ ఎల్లేష్ గౌడ్, గురుకులాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు

సస్పెన్షన్ ఎత్తివేయకుంటే ఢిల్లీ వరకు పోరాటం



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 12 ప్రజాజ్యోతి: ఎంపీ గడ్డం వంశీకృష్ణ నిర్వహించిన స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి హాజరైనందుకే కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు స్థానిక నాయకులను సస్పెండ్ చేయడం అన్యాయమని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దేవు భూమయ్య, కొయ్యూరు ఉపసర్పంచ్ లక్కవు సవేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా, తమపై వచ్చిన ఫిర్యాదుల వివరాలు వెల్లడించకుండా సస్పెన్షన్ విధించడం ఏంటని ప్రశ్నించారు. అక్టోబర్ 26న కొయ్యూరులో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరైనా ముగ్గురిని మాత్రమే సస్పెండ్ చేయడం వెనుక అంతర్యమేమిటని నిలదీశారు. ఈ విషయంపై టీపీసీసీ నాయకత్వానికి వినతిపత్రం అందించినా ఇప్పటివరకు స్పందన లేదన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం వెంటనే స్పందించి దేవు భూమయ్య పేర్కొన్న బాధిత ముగ్గురిపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని, లేనిపక్షంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేస్తామని హెచ్చరించారు. తమపై వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రాయపేట రిజర్వాయర్ బాగు చేయించండి

- రాష్ట్ర ఐడీసీ మాజీ చైర్మన్ ఈద ప్రభుత్వాన్ని డిమాండ్



కాల్వ శ్రీరాంపూర్ నవంబర్ 12 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .రాయపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసినట్లయితే. నీటి కొరత తీరుతుందని వెంటనే దాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర ఐడిసి మాజీ చైర్మన్ ఈ ద శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం రోజున రిజర్వాయర్ ను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గతంలో నేను సీఎం .మంత్రి హరీష్ రావును మెప్పించి. 18 కోట్ల నిధులు తీసుకు వచ్చానని అన్నారు. ఇందులో 11 కోట్ల వరకు పనులు చేయించామని అన్నారు. మిగతా నిధులతో పూర్తి పనులు చేయించే బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని పూర్తి చేయించాలని అన్నారు. ఈ రిజర్వాయర్లో నీరు ఉన్నట్లయితే చుట్టుపక్కల గల వంటలు చెరువు లో నీళ్లు సమృద్ధిగా ఉండి. ఎలాంటి ఎలినోవాలు వచ్చిన నీటి కొరత రాదని ఆయన సూచించారు. 6000 ఎకరాల పొలానికి నీరు అందించే ందుకు ఉపయోగపడుతుందని అన్నారు .ఈయన వెంట మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి. తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక

- తైక్వాండో, కబడ్డీ విభాగాల్లో ముగ్గురు విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి): శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు క్రీడారంగంలో ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎసజ్ీఎఫ్ అండర్–19 తైక్వాండో విభాగంలో వాసరి హారిక, కల్వ రోషిణి ఎంపిక కాగా, కబడ్డీ విభాగంలో ఎర్రవెల్లి అభినయశ్రీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి విద్యార్థులను అభినందించి ఘనంగా సత్కరించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో మరిన్ని విజయాలు సాధించి సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, సెక్రటరీ ముద్దసాని సాయి చైతన్య రెడ్డి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, డిఫెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి, ఫిజికల్ అడ్వైజర్ లెంకల మహిపాల్ రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్‌తోపాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

మండల స్థాయిలో ఓటు హక్కుపై వ్యాసరచన, క్విజ్ పోటీలు

- విద్యార్థుల్లో సాంకేతిక, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించాలి: ఎంఈఓ డాక్టర్ ఏలిగేటి మల్లికార్జున్





గంగాధర 12/నవంబర్/2026: (ప్రజా జ్యోతి): గంగాధర మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ డాక్టర్ ఏలిగేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ఓటు ప్రాముఖ్యత' అనే అంశంపై వ్యాసరచన పోటీలను గురువారం నిర్వహించారు. దీనితో పాటు ఓటర్ల జాబితా తయారీ, ఓటింగ్ మరియు ఓట్ల లెక్కింపు ప్రక్రియలపై క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు మరియు గురుకులాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలను తదుపరి నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 13 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలానా అబ్దుల్ కరీమ్ అసదీకి ఆదర్శ ఇమామ్ పురస్కారం

► మతపరమైన, సామాజిక సేవలకు గుర్తింపుగా ఘన సత్కారం



కోరుట్ల,నవంబర్ 12 ప్రజాజ్యోతి మతపరమైన, సామాజిక, ధార్మిక మరియు సమాజ సంస్కరణ కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్న కోరుట్ల పట్టణం లోని డాక్ బంగ్లా ఈద్గా మసీదు ఇమామ్, ఖతీబ్ హజ్రత్ మౌలానా అబ్దుల్ కరీమ్ సాహెబ్ అసదీని ఆదర్శ ఇమామ్ అవార్డుతో సత్కరించారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి చెందిన మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నుబువ్వత్ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని అందజేశారు.

సమాజానికి మార్గదర్శకంగా ఇమామ్ సేవలు

మౌలానా అబ్దుల్ కరీమ్ అసదీ తన ఇమామ్ బాధ్యతలను కేవలం మసీదులో నమాజ్ నిర్వహించడానికే పరిమితం చేయకుండా, ప్రజల్లో ఆధ్యాత్మిక, నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. యువతకు మంచి మార్గదర్శనం చేయడం, ప్రజల్లో దైవభక్తి, క్రమశిక్షణ, సోదరభావం పెంపొందించడం, సమాజంలో ఐక్యత, సత్ప్రవర్తన నెలకొల్పేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. మసీదుతో పాటు సమాజ అభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అందిస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

సేవలను గుర్తించి సత్కరించిన డాక్టర్ ముఫ్తీ అబ్దుల్ ముయిజ్ షామ్మీ

ఈ పురస్కార ప్రదానంలో ప్రత్యేక చొరవ తీసుకున్న మెట్‌పల్లి ముస్లింపురా లోని ఐడియల్ మోడల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ముఫ్తీ అబ్దుల్ ముయిజ్ షామ్మీని కూడా పలువురు అభినందిస్తున్నారు. మతపరమైన, సామాజిక సేవలు చేస్తూ తెరవెనుక కృషి చేస్తున్న వారిని గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ధార్మిక సేవకులను గౌరవించడం వల్ల వారికి మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా, ఇతరులు కూడా సమాజ సేవలో ముందుకు రావడానికి స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు.

పలువురి అభినందనలు

మౌలానా అబ్దుల్ కరీమ్ అసదీకి 'ఆదర్శ ఇమామ్' పురస్కారం లభించడం పట్ల మతపెద్దలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

కోరుట్ల భారతీయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కోరుట్ల,నవంబర్ 12 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని శ్రీ రామేశ్వర ఆలయంలో గురువారం భారతీయ సంఘం (కాల్వగడ్డ) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా పిట్ట పరందం,సంకు అంబరీష్,అధ్యక్షులుగా నడిమట్ల రాజేశం, ఉపాధ్యక్షులుగా ఎంబేరి రవీందర్, మామిడాల మహదేవ్, ప్రధాన కార్యదర్శిగా ఎంబేరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా ఎంబేరి ఆనంద్, పిట్ట వెంకటేశ్వర్లు, కోశాధికారిగా లుక్క విశాల్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి, సభ్యుల ఐక్యతకు, సామాజిక సేవా కార్యక్రమాలకు నూతన కార్యవర్గం కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు.

కోరుట్ల 19వ వార్డులో
ఇంటి కూల్చివేతతో తీవ్ర కలకలం





- 60 ఏళ్లుగా నివసిస్తున్న ఇంటిని నేలమట్టం చేశారంటూ నిరుపేద మహిళ ఆవేదన..
- కన్నీరుమున్నీరుగా విలపించిన బాధితురాలు
- 300 గజాల స్థలంపై వివాదం..
- సర్వే నంబర్లు, రికార్డుల్లో మార్పులు చేసి ఇతరులకు విక్రయించారంటూ కుటుంబం ఆరోపణ
- కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే కూల్చివేత ఎలా చేపడతారంటూ బాధితుల ప్రశ్న..
- హైకోర్టు ఆదేశాల మేరకే చర్యలు తీసుకున్నామన్న మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర

కోరుట్ల,నవంబర్12 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని 19వ వార్డులో ఇంటి కూల్చివేత ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. దాదాపు 60 ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇంటిని మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో ఓ నిరుపేద మహిళ కన్నీరుమున్నీరుగా విలపించింది. తమకు వారసత్వంగా సంక్రమించిన 300 గజాల స్థలాన్ని కొందరు అక్రమంగా స్వాధీనం చేసుకుని, రికార్డుల్లో మార్పులు చేసి ఇతరులకు విక్రయించారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. తమకు న్యాయం చేయాలని ఎన్నో రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తోంది. అయితే హైకోర్టు ఆదేశాల మేరకే కూల్చివేత చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ వివరణ ఇవ్వడంతో ఈ వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది.

60 ఏళ్ల అనుబంధం.. 300 గజాల స్థలమే వివాదానికి కేంద్రం

బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణం 19వ వార్డులో మారుపాక రాజం కుటుంబానికి చెందిన ఇంటి నంబర్ 4-2-56 పరిధిలో సుమారు 300 గజాల స్థలం ఉంది. ఈ స్థలంతో తమ కుటుంబానికి దాదాపు ఆరు దశాబ్దాలుగా అనుబంధం ఉందని బాధితులు చెబుతున్నారు. అయితే పక్కనే ఉన్న ఇంటి నంబర్ 4-2-56/1కు సంబంధించిన స్థలంతో తమ స్థలాన్ని కలిపి చూపిస్తూ పార్టిషన్ డీడ్‌లో మార్పులు చేశారని ఆరోపిస్తున్నారు. ఈ మార్పుల కారణంగానే అసలు భూ వివాదం మొదలైందని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

వర్షాల కారణంగా ఇల్లు వదిలితే.. రికార్డులే మారిపోయాయా?

2017లో కురిసిన భారీ వర్షాల కారణంగా తమ ఇల్లు దెబ్బతినడంతో కొంతకాలం అద్దె ఇళ్లలో నివసించాల్సి వచ్చిందని బాధిత కుటుంబం తెలిపింది. ఇదే అదునుగా తీసుకుని తమకు తెలియకుండానే ఇంటి స్థలానికి సంబంధించిన రికార్డులు, సర్వే నంబర్లలో మార్పులు చేశారని ఆరోపించింది. అనంతరం తమకు చెందిన స్థలాన్ని కూడా కలిపి ఇతరులకు విక్రయించారని వాపోయింది. ఈ వ్యవహారంలో కొందరు స్థానిక నాయకుల ప్రమేయం ఉందని కూడా బాధితులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ తెలియాల్సి ఉంది.

వారసత్వంగా వచ్చిన ఆస్తి.. భార్య పేరిట గిఫ్ట్ డీడ్!

తమ కుటుంబానికి చెందిన ఆస్తికి సంబంధించి చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయని బాధిత కుటుంబం చెబుతోంది. మారుపాక రాజం మరణానంతరం ఆయన కుమారుడు మారుపాక మల్లేష్ తనకు వారసత్వంగా వచ్చిన 300 గజాల స్థలాన్ని భార్య మారుపాక రజిత పేరిట గిఫ్ట్ డీడ్ చేసినట్లు పేర్కొంటున్నారు. తమ వద్ద ఆస్తికి సంబంధించిన పత్రాలు ఉన్నప్పుడు, తమ స్థలం ఇతరుల పేర్లపైకి ఎలా మారిందని బాధిత కుటుంబం ప్రశ్నిస్తోంది. అసలు రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సర్వే వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కోరుతోంది.

కోర్టులో కేసు ఉండగానే ఇంటి కూల్చివేత!

తమ స్థలానికి సంబంధించిన వివాదంపై ఇప్పటికే న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, కేసు పెండింగ్‌లో ఉందని బాధిత కుటుంబం వెల్లడించింది. న్యాయపరమైన వివాదం కొనసాగుతున్న సమయంలో తమ ఇంటిని కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తోంది. తమ వాదనలు పూర్తిగా పరిశీలించకుండా కూల్చివేత చేపట్టారని ఆవేదన వ్యక్తం చేస్తోంది. మరోవైపు, హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే మున్సిపల్ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర స్పష్టం చేశారు. దీంతో కోర్టు ఆదేశాల పరిధి, కూల్చివేతకు సంబంధించిన అసలు పత్రాలు, అధికారుల చర్యలపై స్పష్టత రావాల్సి ఉంది.

బీడీలు చుట్టుకుంటూ బతుకు బండి.. ఇప్పుడు నిలువ నీడ కూడా కరువైందా?

రోజువారీ కూలి పనులు చేసుకుంటూ, బీడీలు చుట్టుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న నిరుపేద మహిళకు ఈ ఘటన తీరని వేదనను మిగిల్చింది. కష్టపడి జీవనం సాగిస్తున్న తమ కుటుంబానికి ఇప్పుడు నిలువ నీడ లేకుండా పోయిందని ఆమె కన్నీటి పర్యంతమైంది. ఎన్నో ఏళ్లుగా తమకు ఆధారంగా ఉన్న ఇంటిని కళ్లముందే కూల్చివేస్తుండటంతో ఆమె చేసిన రోదనలు స్థానికులను కలచివేశాయి. ఆస్తి వివాదంలో న్యాయం కోసం పోరాడుతున్న తమకు చివరకు ఇల్లు కూడా లేకుండా పోయిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.

జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి.. సమగ్ర విచారణ జరపాలి!

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని బాధిత కుటుంబం కోరుతోంది. తమ 300 గజాల స్థలానికి సంబంధించిన అసలు రికార్డులు, సర్వే నంబర్లు, పార్టిషన్ డీడ్, గిఫ్ట్ డీడ్, రిజిస్ట్రేషన్ వివరాలను సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తోంది.భూ రికార్డుల్లో మార్పులు ఎలా జరిగాయి? స్థలం ఇతరులకు ఏ ప్రాతిపదికన విక్రయించారు? కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్న సమయంలో కూల్చివేతకు సంబంధించిన ఆదేశాలు ఏమిటి? అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించారా? అనే అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోరుతోంది.ఒకవైపు హైకోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నామని మున్సిపల్ అధికారులు చెబుతుండగా.. మరోవైపు తమకు అన్యాయం జరిగిందని నిరుపేద కుటుంబం న్యాయం కోసం వేడుకుంటోంది. అసలు నిజానిజాలు అధికారుల సమగ్ర విచారణలోనే తేలాల్సి ఉంది. ఆరు దశాబ్దాలుగా తమకు అనుబంధంగా ఉన్న ఇంటిని కోల్పోయిన బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందా? 300 గజాల స్థలం వెనుక ఉన్న అసలు భూ రికార్డుల మర్మం వీడుతుందా? అన్నది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.





కోరుట్లకు పూర్తిస్థాయి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధించే వరకు పోరాటం ఆగదు!

- డాక్టర్ వై. అనూప్ రావు ఆధ్వర్యంలో బీజేపీ మహాధర్నా
- వైద్యులు, సిబ్బంది, అత్యాధునిక వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్





కోరుట్ల,నవంబర్ 12 ప్రజాజ్యోతి కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించారు. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రచేపట్టి అక్కడ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనూప్ రావు మాట్లాడుతూ కోరుట్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలంటే ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేవలం 100 పడకల ఆసుపత్రిగా పేరు ఉండటం కాకుండా,అందుకు అనుగుణంగా స్పెషలిస్ట్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. అత్యాధునిక వైద్య పరికరాలు, అవసరమైన మందులు, అత్యవసర చికిత్స సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు వైద్యం కోసం ఇతర పట్టణాలకు వెళ్లే ఇబ్బందులు పడకుండా కోరుట్లలోనే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలని నాయకులు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ కీలక సమస్య పరిష్కారమయ్యేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మహాధర్నాకు ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ డాక్టర్ స్వాతి అనూప్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, గుంటుక సదాశివ్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గుత్తిల తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్, ఎండోమెంట్ జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్, ఇందూరి తిరుమల వాసు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ,మండల అధ్యక్షులు,సర్పంచులు, కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలకు జగిత్యాల జిల్లా నుంచి 84 మంది విద్యార్థులు

- రాయికల్ పాఠశాలల నుంచి పలువురికి అవకాశం



రాయికల్, నవంబర్ 12 (ప్రజాజ్యోతి) ఈ నెల 15న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నారాయణగూడలోని కేఎంఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. జగిత్యాల జిల్లా నుంచి 39 పాఠశాలలకు చెందిన మొత్తం 84 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పరీక్షలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాయికల్ మండలంలోని ప్రగతి ఉన్నత పాఠశాల, విస్డం హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ప్రభుత్వ బాలుర పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ ల నుంచి విద్యార్థులు రాష్ట్రస్థాయి పరీక్షలకు అర్హత సాధించారు.రాయికల్ గోసేవ ఖండా ప్రముఖ్ శ్రీగద్దె సుమన్, జిల్లా గోసేవ ప్రముఖ్ సంతోష్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పరీక్షల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అధికారులకు సమాచారం లేకుండానే అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవం?

- గుండంపల్లిలో రెండో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభంపై వివాదం.. టీచర్ వ్యాఖ్యలతో కొత్త చర్చ

మల్లాపూర్, నవంబర్ 12, ప్రజాజ్యోతి ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలకు కనీస నిబంధనలు, అధికారుల సమన్వయం అవసరం. కానీ మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో రెండో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనం ప్రారంభోత్సవం వ్యవహారం ఇందుకు భిన్నంగా మారింది. సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం లేకుండానే ఈ నెల 19న ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు అంగన్‌వాడీ టీచర్ ఎ.రాధ వెల్లడించడం స్థానికంగా చర్చకు దారితీసింది.గురువారం ఈ విషయంపై టీచర్ చేసిన వ్యాఖ్యలు పలు ప్రశ్నలకు తావిస్తున్నాయి. ప్రారంభోత్సవ తేదీని ఎవరు ఖరారు చేశారు? సర్పంచ్‌కు, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు, డీడబ్ల్యూవోకు, మండల స్థాయి అధికారులకు సమాచారం అందించారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సూపర్‌వైజర్ సూచన మేరకే ప్రారంభోత్సవం ఉంటుందని టీచర్ పేర్కొన్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవన ప్రారంభోత్సవం విషయంలో సంబంధిత శాఖల మధ్య కనీస సమన్వయం లేకపోవడం విమర్శలకు కారణమవుతోంది. ఒకవేళ ఉన్నతాధికారుల అనుమతి, ఆదేశాలు లేకుండానే తేదీ నిర్ణయించి ఉంటే బాధ్యత ఎవరిదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ప్రారంభోత్సవం వెనుక ఉన్న నిర్ణయం ఎవరది? అధికారిక అనుమతులతోనే కార్యక్రమం జరుగుతుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

నూతన ఆలయ కమిటీకి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుభాకాంక్షలు



బీర్‌పూర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని శ్రీ కోదండ రామాలయ నూతన కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం ప్రతినిధులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ చైర్మన్ గుండ సురేష్, వైస్ చైర్మన్ శ్రీరాముల మురళి, అర్చకులు ఎమ్మెల్యేకు ప్రసాదాలు అందజేయగా, గౌడ సంఘం అధ్యక్షుడు పెద్దగౌడ్, పొన్నం లక్ష్మణ్ తదితరులు శాలువాతో సత్కరించారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని ఆలయాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. అటవీ అనుమతుల వల్ల రోల్లవాగు ప్రాజెక్టు పనులు ఆలస్యమవుతున్నాయని, దీనిపై రాష్ట్ర, ఢిల్లీ అధికారులకు విన్నవించామన్నారు. రైతుల పంటలు ఎండకుండా ఉండేందుకు రోల్లవాగు గేట్లు ఎత్తి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ నవీన్ రావు, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల విజ్ఞప్తికి స్పందన.. రోల్లవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటి విడుదల



బీర్ పూర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలంలోని చివరి ఆయకట్టు వరి పంటలకు చివరి తడి నీరు అందించాలన్నరైతులు, మండల నాయకుల విజ్ఞప్తికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వెంటనే స్పందించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన ఆయన, గురువారం రోల్లవాగు ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు. తమ కష్టాలను గుర్తించి సకాలంలో పంటలకు సాగునీరు అందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు బీర్ పూర్ మండల రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కొల్వాయి నవీన్ రావు, బీర్ పూర్ సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ ఏసుగంటి జితేందర్, కృష్ణ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజుగోపాల్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారపాక రమేష్, ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

ఆది శ్రీనివాస్‌ను పరామర్శించిన తిరుమల గంగాధర్



కోరుట్ల,నవంబర్ 12ప్రజాజ్యోతి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇటీవల కథలాపూర్ పర్యటనలో కాలికి గాయమవడంతో గురువారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ వేములవాడలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజ్వన్ పాషా, తెడ్డు విజయ్, వోలెపు రాజేష్, ఎల్ల గణేష్, దర్శనం రాజు, ప్రశాంత్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి బాటలు.. రూ. 40 లక్షలతో నూతన పంచాయతీ భవనాలు!



బీర్ పూర్, నవంబర్ 12 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలంలోని చిన్న కోల్వాయి, కందేన కుంట గ్రామాల్లో ఒక్కోటి రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవనాలకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలు బీర్ పూర్ పీహెచ్‌సీ మరియు పల్లె దవాఖానాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత ఉపాధి కోసం జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలలోని నూతన కోర్సులను, అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. 95 శాతం పూర్తయిన రోళ్లవాగు ప్రాజెక్టుకు అటవీ అనుమతుల కోసం రెవెన్యూ భూమి బదలాయింపు ప్రక్రియ నడుస్తోందని, త్వరలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం కోసం సర్పంచులు చొరవ తీసుకుని 'మ్యాజిక్ డ్రైన్ల' నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు తొడసం గంగవ్వ ఇస్రు, నర్సయ్య, ఎంపీడీఓ భీమేష్, ఎంపీఓ మధు, డీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రామచంద్రరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు హర్షకోట రాజగోపాల్ రావు, ప్యాక్స్ చైర్మన్ నవీన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్, సర్పంచులు రంగు లక్ష్మణ్, కొనపెల్లి శేఖర్, చిక్రమ్ మారుతి, తోట శ్రీనివాస్, చల్ల లక్ష్మణ్, బనుక సతీష్, ఎడ్ల సుషిన్, తొగిట సురేందర్, బోడ సాగర్, పుర్క రామచందర్, మాజీ సర్పంచులు నల్ల మహిపాల్ రెడ్డి, దోసారపు శ్రీనివాస్, చుంచు నరేందర్, నాయకులు రామకిష్ట గంగాధర్, శీలం లింగన్న, జక్కినపెల్లి శ్రీనివాస రావు, ఎలగందుల అనిల్, మెరుగు రాజేశం, దండికె తిరుపతి, శీలం రమేష్, శీలం రవి, బద్ది భీమన్న, లస్మయ్య, చిక్రాం రామ్సాబ్ ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మాజీ సర్పంచులు, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.